నేటి దినపత్రిక

# సూర్య

సోమవారం
29 జనవరి
2024
పేజీలు 8

పల్నాడు జిల్లా






# మహిళల ఆర్ధిక స్వావలంబనకే ఆసరా

## పథకాలు ఇస్తే సోమరిపోతులవుతారా

- మానవత్వం లేకుండా మాట్లాడుతున్న చంద్రబాబు
- దాచేపల్లిలో ఆసరా చెక్కులు, ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాసు



**దాచేపల్లి, మేజర్ న్యూస్**

మహిళల సంక్షేమమే లక్ష్యంగా, వారి జీవన ప్రమాణాలు పెరిగే విధంగా, వారి ఆర్థిక స్వాబలంబన కోసమే ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం దాచేపల్లిలోని అన్ని వార్డులకు సంబంధించిన డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కులను, బడుగులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన అనేక పథకాలు వారి కుటుంబాలు ఆర్థిక స్వావలంబన కోసమేనని అన్నారు. గతంలో



ప్రజలను జాగృతం చేసే బాధ్యత

# జర్నలిస్టులదే

- జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతా
- ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

3 లో



తొండపిలో "కన్నా" ప్రచార

# రథంపై రాళ్లదాడి...!!

- కన్నా పిఆర్ఓ స్వామికి తీవ్ర గాయాలు...
- కానిస్టేబుల్‌కు గాయాలు

3 లో




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక **సూర్య**

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు ఈ నెల 31వ తేదీలోగా సంప్రదించగలరు.

1. చిలకలూరిపేట, 2. చిలకలూరిపేట రూరల్, 3. నాదెండ్ల, 4. నరసరావుపేట రూరల్, 5. నరసరావుపేట క్రైం, 6. బెల్లంకొండ, 7. ముప్పాళ్ళ, 8.అచ్చంపేట, 9.క్రోసూరు, 10. అమరావతి, 11.రొంపిచర్ల, 12. నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి
సెల్ : 98499 96624

# ఎన్నికల్లో పోటీ చేస్తానని వెల్లడి: మాజీ ఎమ్మెల్యే మక్కెన



వినుకొండ, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా వినుకొండ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే వైసీపీ ముఖ్య నేత మక్కెన మల్లికార్జునరావు వైసీపీని వీడడం ఖాయమన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. మక్కెన మల్లికార్జున రావు వినుకొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తీరుపై ఆయన అసహనముతో ఉన్నట్లు మక్కెన పరోక్షంగా స్పష్టం చేయడమే కాకుండా, ఒంటెద్దు పోకడ పనికిరాదంటూ నియోజకవర్గంలో కక్షలు కార్పన్యాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించొద్దని వినుకొండ లో ఎప్పుడు రౌడీయిజం లేదని పరోక్షంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తీరును ఆయన తప్పు పట్టారు. వ్యక్తిగత విమర్శలు చేయ నంటూనే వినుకొండ నియోజకవర్గం అభివృద్ధి అంతా తానే చేశారన్న ధోరణి పనికిరాదంటూ బొల్లా ను ఉద్దేశించి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు వినుకొండకు ఎమ్మెల్యేలు గా పనిచేసిన పదిమందిలో తాను ఒకడినని తన హయాంతో పాటు అందరూ ఎమ్మెల్యేల సహకారంతో వినుకొం డ అభివృద్ధి పదంలో నడుస్తుందని చెప్పిన మక్కెన తన హయాంలో జరిగిన అభివృద్ధిని మీడియా సమక్షంలో వివరించారు. ఎన్నికలు సమీపిస్తుం డడంతో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడు గులు వేస్తున్నానని కచ్చితంగా 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. అభిమానులు తన అనుచరులతో చర్చించి త్వరలో నే తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని మక్కెన స్పష్టం చేశారు. సింగర చెరువును గతంలో ఎమ్మెల్యేలుగా చేసిన పలువురు సింగర్ చెరువుకు కృషి చేశారని గతంలో 50 ఎకరాలుగా ఉన్న చెరువును 2004-2009 మధ్య ఎమ్మెల్యే గా మరో 90 ఎకరాలను కలిపి మొత్తంగా ఒకే చెరువుని చేసి అభివృద్ధి చేశా మని దానికి సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నాటి నుండి నేటి వరకు ఎమ్మెల్యేలుగా చేసిన ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిని బట్టి నియోజకవర్గ అభివృద్ధిలో కృషి చేశారన్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తాను ఒక్కడినే వినుకొండను ఉద్ధరించానని చెప్పడం బాధాకర మని తన ఏం చేశారు చెప్పుకుంటే అభ్యంతరం లేదు కానీ గత ఎమ్మెల్యేలు ఏం చేశారు అంతా శూన్యం ఉన్నట్లుగా చెప్పడం సమంజస కాదని పరోక్షంగా హెచ్చరిం చారు. ఇప్పటివరకు చేసిన ఎమ్మెల్యేలు అందరికం టే తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వినుకొండ మున్సిపాలిటీగా అప్గ్రేడ్ కావడంతో అన్ని విధాల అభివృద్ధి చేశానని అభివృద్ధిలో ముందుండే వ్యక్తిగా తన పేరు చిరస్థాయిగా ఉంటుందని అంత అభి వృద్ధి చేయడానికి కారణం అప్పటి మున్సిపాలిటీ చైర్మన్ గుంతకల ప్రసాద్ వైస్ చైర్మన్ తో పాటు పాలక మండల సభ్యులు నియోజకవ ర్గంలోని ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు మార్కెట్ యార్డ్ చైర్మన్ లు అన్ని విధాల సహకరించడంతోనే అది ఈనాటికీ సగరువంగ చెప్పుకోగలుగుతున్నట్లు తెలిపినమెక్కిన రానునే ఎన్నికలలో తాను తప్పుగా పోటీ చేస్తానని చెప్పకనే చెప్పారు తాను వైసీపీ నీ వేడనున్నట్లు అర్థమైందని చర్చించి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయల కృషి దొమ్మర్లగుంది ప్రాజెక్టుకు అన్ని అనుమతులు వచ్చాయని బ్రిడ్జితోపాటు అనేక అభివృద్ధి పనులు ఆయన నిధులు ఆయన కృషి వలన సాధ్యమైందని సంతోషం వ్యక్తం చేశారు. మక్కెన తన అనుచరు లతో చర్చించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ వైసీపీని వేయడం ఖాయమని చెప్పకనే చెప్పారు.

## పోలీసుల వేధింపులు తాళలేక
# టీడీపీ కార్యకర్త ఆత్మహత్య
### - పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు



నరసరావుపేట, మేజర్‌న్యూస్
వెల్దుర్తి మండలం బంగారు పెంట తండాకు చెందిన టిడిపి కార్యకర్త దుర్గారావు పోలీసులు వేధింపులు తాలలేక ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెల్దుర్తి పోలీసుల వేధింపులను టిడిపి తీవ్రంగా ఖండిస్తుందని, దుర్గారావు మృతి పట్ల పోలీసులు సమాధానం చెప్పాలని అన్నారు. తెలుగుదేశం పార్టీలో పనిచేస్తున్న దుర్గారావు అధికార వైసిపి టార్గెట్ చేసి పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ మద్యం కేసు బనాయించారని అన్నారు. టిడిపి కార్యకర్త దుర్గారావు పై అక్రమ మద్యం కేసు పరాయించడం జరిగిందని, బాధితుడు హైకోర్టు ద్వారా ముందస్తుబేలు పొంది ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ దుర్గారావు టిడిపిని వదిలి వైసీపీలో చేరాలని కొన్ని నెలలుగా వెల్దుర్తి ఎస్సై ద్వారా వైసిపి నాయకులు ఒత్తిడికి గురి చేశారని అన్నారు. పార్టీని వీడేది లేదని నిరాకరించడంతో కక్ష కట్టి అక్రమ మద్యం కేసు బనాయించి వేధించడం దుర్మార్గమన్నారు. పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన దుర్గారావు మృతికి పోలీసులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రక్షణ ఇవ్వాల్సిన పోలీసులు వల్లే ప్రాణాలు పోయే పరిస్థితుల్లోకి రాష్ట్రాన్ని తీసుకువెళ్లారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గారావు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నక్షత్రపు ప్రసాద్‌కు అభినందన



మాచర్ల, మేజర్‌న్యూస్
జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమితులైన నక్షత్రపు ప్రసాదు ను దుర్గి మండలం జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి అభినందించారు. ప్రసాద్ ను ఘనంగా దృశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిని మాచర్ల నియోజకవర్గంలో గెలిపించుకోవాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి పులి హరి, అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదు, దుర్గి మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు, రుద్రాల రవి కారంపూడి మండల అధ్యక్షుడు కేసనపల్లి కృష్ణబాబు, వెల్దుర్తి మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య, మాచర్ల మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, రెంటచింతల మండల అధ్యక్షుడు అంబటి నరసింహారావు, మాచర్ల మండల మహిళ విభాగం కొప్పుల వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు జానకి రామయ్య మేకల దాసు మాచర్ల వాసు సింగు నాగేశ్వరావు సూరె వెంకటేశ్వర్లు అవుల వెంకటేశ్వర్లు, వీరస్వామి మునగ రాంబాబు,బీజేపీ మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

# విగ్రహ ఆవిష్కరణ సభా... వై.సి.పి పార్టీ సభా..!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
సత్తెనపల్లి పట్టణమెయిన్ రోడ్డు పక్కన జరిగిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య విగ్రహ ఆవిష్కరణ సభా ! వై.సి.పి పార్టీ సభా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు విమర్శి ంచారు. ప్రధాన వ్యాపార కూడలిలో కాకుండా ,భవిష్యత్ కార్యక్రమాలు సక్రమంగా జరుపుకోటా నికి వీలు లేని చెత్త,చెదారం వేసే ప్రాంతాలలో రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించడం దారుణ మన్నారు. మాజీ మున్సిపల్ వైస్ -చైర్మన్ ఆతు కూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... జరిగిన రోశయ్య విగ్రహ ఆవిష్కరణ సభ నిర్వహణ ఆర్య వైశ్య చలివేంద్ర సంఘం అన్నారు...కాని ఆది నుంచి అంతము వరకు జరిగిన తీరు చూస్తే చలివేంద్ర సంఘం వై.సి.పి యొక్క అనుబంధ సంస్థలా మారిందని విమర్శించారు. తీసుకొన్న చందాలు అందరివీ నిర్వహణ మాత్రం అంబటి రాంబాబు చెప్పినట్లే చేశాము అని చెప్పటం దారుణమన్నారు. ఆ.వో.పా నాయకులు, తెలుగు దేశం పార్టీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు, స్వర్గీయ కొణిజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం విగ్రహం ముందే జరిగిన తప్పిదాలు మీద తెదేపా వాణిజ్య విభాగం, పార్టీలో పదవులు ఉన్న నాయకులు కార్యక్రమంలో పాల్గొని తమ అవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జవ్వాజి రామమోహనరావు, పోతుగంటి రామకోటే శ్వరరావు, దూపగుంట్ల జానకీరామారావు, నోముల వెంకట రమణ, బచ్చు కొండలు, దేవతి శివప్రసాద్, మోటమర్రి బ్రహ్మం ,అన్నం బాల సుబ్రమణ్యం, బాలనాగు శివ కోటేశ్వరరావు, తవ్వా శ్రీనివాసరావు, యువ న్యాయవాది, లీగల్ సెల్ నాయకులు తవ్వా హరినాథ్ పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకే ఆసరా

(మొదటి పేజీ తరువాయి)



ద్వాక్రా సంఘాలకు ఐదు లక్షల లోపే రుణాలు ఇచ్చే వారన్నారు. ప్రస్తుతం ఒక్కొక్క సంఘానికి 10 నుంచి 15 లక్షలు రూపాయలు రుణాలు ఇస్తున్నట్టు తెలిపారు. ద్వాక్రా మహిళలు పైసా పైసా కూడబెట్టుకొని కుటుంబ భారాన్ని మోస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం వారికి తోచితంగా సహాయ పడాలన్న లక్ష్యంతోనే సంఘాలకు సంబంధించిన రుణాల వడ్డీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెల్లించారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను చూసి ప్రతిపక్షాలు కుళ్లుకుంటున్నాయన్నారు.అమ్మ ఒడి, ఆసరా, వసతి దీవెన, మహిళలకు చేయూత లాంటి పథకాలు ప్రవేశపెట్టి అందరిని సోమరిపోతులగా మార్చాలని చంద్రబాబు అనటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పథకాల వల్ల మీరు సోమరిపోతులు అయ్యారా..? అంటూ మహిళలను మహిళలను అడగటంతో లేదు.. లేదు అంటూ మహిళలు నినాదం చేశారు. పథకాలిస్తే సోమరిపోతులంటున్నావు నీకు మానవత్వం ఉందా చంద్రబాబు... అంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రతి కుటుంబానికి మంచి చేయగలిగాం.. అభివృద్ధి కూడా చేసాం. వైసిపి ప్రభుత్వం వలన మీ కుటుంబానికి మంచి జరిగిందని భావిస్తే.. మళ్లీ మమ్మల్ని దీవించండి... అని ఎమ్మెల్యే కాసు వ్యాఖ్యానించారు. ఈ మాటలు చెప్పటానికి ఎంత చిత్తశుద్ధి ఉండాలి.. వచ్చే ఎన్నికల్లో మళ్లీ మమ్మల్ని దీవించండి. ఇంకా మంచి చేయటానికి ప్రయత్నిస్తాం. పథకాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మునగా నిమ్మయ్య, మాజీ సర్పంచ్ బుర్రి విజయకుమార్ రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, జాకీర్ హుస్సేన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మందపాటి రమేష్ రెడ్డి,వైసిపి మండల,పట్టణ అధ్యక్షులు కోట కృష్ణ, టమాటా సుభాని, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి పద్మ, కౌన్సిలర్లు, ఎమ్మార్వో కరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తొండపిలో "కన్నా" ప్రచార రథం పై రాళ్లదాడి...!!

**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, ముప్పాళ్ల మండలం, తొండపి గ్రామంలో "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" నిర్వహణలో భాగంగా జరిగిన ప్రచార ర్యాలీపై రాళ్ల వర్షం కురిసింది. గుర్తుతెలియని దుండగులు తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీపై రాళ్ల వర్షం కురిపించారు. వీధిలైట్లు తీసి మరి ఈ దాడికి పాల్పడినట్లు చెబుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రాత్రి గ్రామంలో " బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఆయనకు మహిళలు హారతులు తోటి ఘన స్వాగతం పలికారు. తదానంతరం మహిళలకు కరపత్రాలు పంచి పథకాల గురించి వివరించారు. ఈ క్రమంలో కన్నా లక్ష్మీనారాయణ ప్రచార రథం పై నుండి ప్రజలకు అభివాదం చేసుకుంటూ గ్రామంలోకి ప్రవేశించారు. ఈలోగా కరెంట్ పోవడం... రాళ్లదాడి జరగటం... క్షణాల్లో జరిగిపోయింది. ఊహించని విధంగా జరిగిన ఈ పరిణామాలకు దేశం కార్యకర్తలు చెదిరిపోయారు. జరిగిన ఈ దాడిలో ముగ్గురికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇందులో కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న ముప్పాళ్ళ పోలీసులు గ్రామానికి చేరుకొని పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి పరిస్థితులను సమీక్షిస్తున్నారు. గాయాలైన వారిలో కన్నా లక్ష్మీనారాయణ పిఆర్ఓ స్వామి ఉన్నారు.



# ప్రజలను జాగృతం చేసే బాధ్యత జర్నలిస్టులదే



మాచర్ల, మేజర్ న్యూస్ : వ్యవస్థలోని ప్రజలను జాగృతం చేసే బాధ్యత జర్నలిస్టుల దేనని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం మాచర్ల పట్టణంలోని వివిఎన్ గార్డెన్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. సభకు ఏపీడబ్ల్యూజే నాయకులు జగన్ అధ్యక్ష వహించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొలది విశ్వవ్యాప్తంగా జరుగుతున్న అనేక విషయాలు మన కళ్ళ ముందే ప్రత్యక్షమవుతున్నాయి అన్నారు. గతంలో కొన్ని పత్రికలే ఉండేవన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అనేక వ్యవస్థలలో న్యూస్ చానల్స్ వచ్చాయి అన్నారు. జర్నలిస్టుల పాత్ర అధికమైందన్నారు. వ్యవస్థలు మారుతున్న కొలది పత్రికల పాత్ర ద్విగుణీకృతమైందన్నారు. అయితే దురదృష్టవశాస్తూ సమాజంలోని చెడును రూపుమాపాల్సిన పత్రిక వ్యవస్థలు డివిజన్ గా మారిపోయాయి అన్నారు. అంటే పార్టీల పరమే అన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టులు కూడా డివిజన్ గా మారిపోయారు అన్నారు. అయితే నాకు యాజమాన్యాల తో సంబంధం లేదు. పనిచేసే జర్నలిస్టులే ముఖ్యం. వారి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూనే ఉంటాను. వ్యతిరేక వార్తలు రావడం సహజం. అయితే, పనులు కూడా చేశామని చెప్పటం కొంత బాధ కలిగిస్తున్న విషయం అన్నారు. ఈ విషయంలో జర్నలిస్టులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ, ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో కూడా కొర్రీలు పెడుతుంది అన్నారు. ఇది ఏమాత్రం సమంజసము ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. ఎమ్మెల్యేలకు ఇస్తున్న ఇంటి స్థలాల విషయంలో కనబడలేదు నిబంధనలు జర్నలిస్టుల విషయంలో కనిపిస్తున్నాయా..? ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే నిబంధనలు తొలగించాలని సూచించారు. ఇదిలా ఉండగా, మాచర్ల నియోజకవర్గం నూతన అధ్యక్షులుగా కొత్తమాసు శ్రీరామమూర్తి, సెక్రటరీగా షేక్ కరీముల్లా, కోశాధికారిగా బి రామచంద్రారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా ఆది విష్ణు యాదవ్ నూతన కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, ఐజేయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు దాసరి భువనేశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పల్నాడు జిల్లా కన్వీనర్ విద్యాధరణి మురళి, సామ్నా రాష్ట్ర కోశాధికారి వి నరసరాజు హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వి వి ఎన్ గార్డెన్ నుంచి మాచర్ల పట్టణ సెంటర్ వరకు జర్నలిస్టులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్న ఏపీయూడబ్ల్యూజే జెండాను ఆవిష్కరించారు. అనంతరం వి వి ఎన్ గార్డెన్లో పల్నాడు జిల్లా తొలి కార్యవర్గ సమావేశం పల్నాడు జిల్లా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి దాప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లో కోత విధించడం దారుణం ఏపీయూడబ్ల్యూజే నేతలు అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే నిరంతరం పోరాడుతుందని రాష్ట్ర కార్యదర్శి చందు జనార్ధన్ అన్నారు . మాచర్ల నియోజకవర్గం కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ చాలీచాలని సంపాదనతో ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల పరిస్థితి క్లిష్టంగా ఉందని అంతేకాక జర్నలిస్టుల పట్ల దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కోశాధికారి వెంకటప్పయ్య, కౌన్సిల్ సభ్యులు రమేష్, బాల బోయిన పాపారావు, సహాయ కార్యదర్శి మాగులూరి రాంబాబు, కార్యవర్గ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, కోటేశ్వరాచారి, అల్లాబక్షు, శ్రీనివాసరెడ్డి, పూర్ణచంద్రరావు, మాచర్ల నియోజకవర్గ నూతన కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన కమిటీ సభ్యులలో, బాహటం శేషగిరిరాజు, సంతోష్, మల్లికార్జునరావు, యోహాను, చిన్నా నాయక్, వెంకటేశ్వర్లు, ఉదయ్ కిరణ్, వెంకటరామయ్య, సాయి, దానియేలు, రాంబాబు, మోహన్ రావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, శ్రీనివాసరావు, జానీభాష, సంజయ్ ఉన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన మాచర్ల నియోజకవర్గం నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.





# వైభవంగా ప్రసన్నాంజనేయ స్వామి రథోత్సవం

**- ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి - విశేషంగా తరలివచ్చిన భక్తజనం**

**పిడుగురాళ్ళటౌన్, మేజర్ న్యూస్**

పిడుగురాళ్ల వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. రెండు దశాబ్దాల నుంచి పిడుగురాళ్ల పట్టణంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రసన్నాంజనేయ స్వామి రథోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందన్న నానుడి ఉంది. ఈ నేపథ్యంలో పిడుగురాళ్ల మండలం వాసులే కాకుండా ప్రాంతాల నుంచి వచ్చిన అశేష భక్తజనం ఈ రథోత్సవంలో పాల్గొంటారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిపాల్గొన్నారు. మధ్యాహ్నం ఎంపీ కృష్ణదేవరాయలు ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ దేవదేవుని మహిమ వల్ల అందరం సుభిక్షంగా ఉన్నాం... వచ్చేటప్పుడు తెచ్చేదేం లేదు పోయేటప్పుడు తీసుకెళ్లేదేమీ లేదు అన్న భావనతో ప్రతి ఒక్కరూ మెలగాలి. ఆరాటం అత్యాశతో జీవితాలను సుఖమయం లేకుండా చేసుకోవద్దని సూచించారు. రెండు దశాబ్దాలుగా ఆ దేవదేవుని రథోత్సవం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. ఒక నెల ఆగితే, బైపాస్ నిర్మాణం పూర్తవుతుందని రథోత్సవం జరుపుకోవచ్చు అన్నారు. తొలుత ఆలయ కమిటీ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. రథోత్సవం ప్రారంభించిన మహేష్ రెడ్డి మాట్లాడుతూ జైశ్రీరామ్ అనే నినాదాలు అందరూ పలకాలని, ప్రతి ఏటా జరిగే ఈ రథోత్సవం పిడుగురాళ్ల పట్టణంతోపాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకి తిరునాళ్లను తలపిస్తుంది. ఈ రథోత్సవానికి వేలాది మంది భక్తులు పార్టీలకు, కులాలకు, అతీతంగా పాల్గొని జయప్రదం చేయటం తనకెంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డి వెంట పిడుగురాళ్ల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ భవనాసి ఎల్లారావు, ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి వీరభద్రుని రామిరెడ్డి, వైయస్సార్ పార్టీ యూత్ గొట్టముక్కల పవన్ రెడ్డి, కాకుమాను గోపి, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి ఇంకా ప్రముఖులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# “ దేశం” తీర్థం పుచ్చుకున్న 100 మైనార్టీ కుటుంబాలు







సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణం లోని 26వ వార్డు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన వందలాది మంది కార్యకర్తలు ఆదివారం మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మహబూబ్ జానీ, అలీ, అల్లా బక్షు, జేపీఎస్ జానీ బాషా, నాగుల్ మీరా, మహబూబ్ సుభాని, జానీ, బాజీ, అసిన్, బాజీ సైదు, దాదావాలి, షేక్ బాబు, నాగుల్ షరీఫ్, గౌస్, మహబూబ్ సుభాని, మహబూబ్, అజ్మతుల్లా, అజీజ్ ఉల్లా, అబ్దుల్లా, ఖలీల్, హష్రాఫ్ అలీ, మహమ్మద్ అలీ, అబ్దుల్ రెహమాన్, మీరావలి, సైదులు, సిలార్, మదార్ తో పాటు 100కుటుంబాల వారు, సయ్యద్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో తెలుగుదేశం లో చేరారు. వీరందరికీ కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువా కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఎల్లినేడి రామస్వామి, మాజీ మున్సిపల్ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు అమరేశ్వర రావు, రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జానీ బాబు, జిల్లా అధికార ప్రతినిధులు పూజల వెంకట కోటయ్య, సీతయ్య, నియోజవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ రాంబో బుడే, నాయకులు సయ్యద్ మాబు, షేక్ దూద్ కె, సయ్యద్ నూర్ మొహిద్దిన్, ఆర్మీ సైదా, సయ్యద్ జాన్ సైదా, సయ్యద్ నాగుల్ మీరా, జనసేన నాయకులు రాడ్ల శ్రీను, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. తొలుత పట్టణంలో ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు.



## వైభవంగా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

త్యాగరాజ ఆరాధన ఉత్సవాలలో భాగంగా త్యాగరాజ సంకీర్తనా కార్యక్రమం, ఆదివారం స్వామి వివేకానంద చైతన్య భారతి ఆధ్వర్యంలో సత్తెనపల్లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు జరిగింది. స్వామి వివేకానంద చైతన్య భారతి అధ్యక్షులు డాక్టర్ జి శ్రీధర్ సభా పరిచయం నిర్వహించారు. సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు( హైదరాబాద్) రవి కులోత్తమరావు, ఆర్ సుధా లక్ష్మి, దక్షిణామూర్తి, షణ్ముఖ, వెంకటేష్ ఆలపించిన సంకీర్తన సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గౌరవ అధ్యక్షులు కొల్లిపర కాశీ విశ్వనాథం, డాక్టర్ జి చంద్రశేఖర రావు, దేవరశెట్టి రవికుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణంలో 3వ వార్డ్ నిమ్మతోటలోని డాక్టర్ జాన్ వలి నూతన హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం డాక్టర్ జాన్ వలి కి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద చెరువులోని కాసు కన్వెన్షన్ లో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ వారి భాగ్య విధాత భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాకుమాను బజారులోని జి వి ఏ ఆర్ కాన్ఫరెన్స్ హాల్లో డాక్టర్ భవనం హనుమ శ్రీనివాస్ రెడ్డి ప్రతిభకు పురస్కారం సన్మాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం డాక్టర్ హనుమ శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని బాబాపేట మసీదులో నియోజకవర్గంలోని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రకాష్ నగర్లోని %ూ%-1 కన్వెన్షన్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషి షేక్ అబ్దుల్ గఫూర్ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో నోముల కోటిరెడ్డి కుమార్తె నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొని స్థానిక పార్టీ నాయకులతో కలిసి చిన్నారిని అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి, మరొకరికి గాయాలు





విజయపురిసౌత్, మేజర్‌న్యూస్

మాచర్ల మండలం భైరవనిపాడు గ్రామ సమీపంలో నాగిరెడ్డి రైతు బజార్ దగ్గర్లో ఆదివారం రాత్రి 7:30 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. నాగార్జునసాగర్ నుండి మాచర్ల కు ద్విచక్ర వాహనం మీద ప్రయాణిస్తున్న ఖమ్మంపాడు గ్రామానికి చెందిన కలివేల మనీ తండ్రి సాంసంగ్, గుర్తుతెలియని భారీ వాహనం గుద్దటంవల్ల అక్కడికక్కడే చనిపోయాడు. మరొకరికి తీవ్ర గాయాల పాలయ్యాడు ఇతను 108 వాహనంలో చికిత్స కొరకు మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి

## జేబీపీ జిల్లా అధ్యక్షుడు “జొన్నలగడ్డ” డిమాండ్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ఉపాధ్యాయుల ఉద్యోగాల భర్తీ కోసం రానున్న జూన్ నాటికి ఖాళీ కానున్నా వాటితో కలిపి 50 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 50, 577 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో గతేడాది ప్రకటించిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర సమయంలో రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం కేవలం 6 వేలు ఉద్యోగాలు మాత్రమే ఖాళీగా ఉన్నాయని శాసనమండలిలో అసత్య సమాధానాలు చెప్పించారని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారంలో ఉన్నప్పుడు మరోలాగా ఉద్యోగాల ఖాళీల విషయంలో పొంతనలేని సమాధానాలు చెప్పటం ఏంటని ఆయన ప్రశ్నించారు. సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్లో 50 వేలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెబుతుంటే ప్రభుత్వం కలబొల్లి మాటలాడుతోందన్నారు. ఆర్థిక రాజకీయ అవసరాల కోసం ముఖ్యమంత్రి పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచి నిరుద్యోగులను అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. ఏటా ఉద్యోగ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నాలుగేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేసుకుంటూ వచ్చారని విమర్శించారు. నిరుద్యోగుల నుంచి వ్యతిరేకత వస్తుందని ఇటీవల మంత్రి బొత్స సత్యనారాయణ ద్వారా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పించి నెలలు గడుస్తున్నా నేటికీ ఆ మాటకి ముఖ్యమంత్రి కట్టుబడి లేదన్నారు. ఇదిలావుండగా నోటిఫికేషన్ విడుదల చేయాలని వివిధ సంఘాల నాయకులు విజయవాడలో దీక్షా చేస్తుంటే పోలీసులు ద్వారా దీక్షా భగ్నం చేయించడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆలస్యం చేయకుండా ఇచ్చిన మాట ప్రకారంగా వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన కోరారు.

# గ్రామీణ పేదరిక నిర్మూలన, సమస్త ఉద్యోగులకు అండగా వైయస్ షర్మిలమ్మ: అట్లూరి



వినుకొండ, మేజర్‌న్యూస్

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో పనిచేస్తున్న అన్ని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల లక్ష్య సాధన కొరకు డి ఆర్ డి ఏ వైయస్సార్ క్రాంతి పదం ఉద్యోగులు అనేకమంది రోడ్డు మీదకు వచ్చి నిరవధిక సమ్మెలు చేస్తూ ఉన్న ఉద్యోగులకు సపోర్టుగా వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అట్లూరి విజయ్ కుమార్ వారికి మద్దతు తెలియజేసారు. సమ్మెలో కూర్చొని అఖిలపక్షంతో కలిసి పోరాటం చేసే దిశగా ముందుకు నడుస్తున్న అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని ముఖ్యంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సమస్త వారు చేస్తున్న ఉద్యోగాలకు అనేకమైన ఇబ్బందులు పెడుతూ ఉద్యోగస్తుల డిమాండ్ల లక్ష్యసాధనకై పోరాటం చేస్తున్న అఖిలపక్షం అందరూ కలిసి వారికి మద్దతుగా నిలవడం జరిగిందని అంతేకాదు వారు చేస్తున్నటువంటి ఎలాంటి కార్యక్రమాలైనా వారికి మద్దతుగా నిలుస్తామని రానున్న రోజుల్లో వారు చేసే ఉద్యమాలకు వారికి తోడుగా అండదండలుగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పేరు పెట్టుకుని వారి పేరుకు మచ్చ తెచ్చే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవర్తిస్తూ రాజశేఖర్ రెడ్డి పేరును చెడగొడుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ని విజయకుమార్ అన్నారు అంతే కాదు నిజమైన ఒక గొప్ప మహెూన్నతమైన వ్యక్తిత్వం కలిగిన రాజశేఖర్ రెడ్డి బిడ్డ అంటే ఆమె వైయస్ షర్మిలమ్మ ని, ఈ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శరిమలమ్మ నాయకత్వంలో రాజశేఖర్ రెడ్డి లక్ష సాధనకై రాజశేఖర్ రెడ్డి పోరాటపటిమా రాజశేఖర్ రెడ్డి లక్ష్యాన్ని చేచిక్కించుకునే దిశగా షర్మిలమ్మ అడుగులు వేస్తూ పేద ప్రజల కోసం ముందుకు నడుస్తున్న గొప్ప మహిళా నాయకురాలు ఎవరన్నా ఉన్నారు అని అంటే అది ఒక్క వైయస్ షర్మిలమ్మ ని మీరు చేస్తున్న ఉద్యమానికి షర్మిలమ్మ పిలుపుమేరకు మీకు అన్ని విధాలుగా అండదండలుగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అట్లూరి విజయ్ కుమార్ అన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ద్వారా షర్మిలమ్మ నాయకత్వంలో ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ ప్రభుత్వాన్ని ఎండగట్టే దిశగా మా నాయకురాలు అడుగులు వేస్తుందని అట్లూరి విజయ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై టీడీపీ సమావేశం



నరసరావుపేట మేజర్‌న్యూస్

నరసరావుపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ క్లస్టర్ ఇన్ చార్జు బూత్ ఇన్‌చార్జు,యూనిట్ ఇన్ చార్జిల ఇంటిగ్రేటెడ్ శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నిర్వహణ అంశం పై క్లస్టర్ ఇన్‌చార్జ్, బూత్ ఇన్‌చార్జ్, యూనిట్ ఇన్‌చార్జిలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రతిఒక్కరూ పోల్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టాలని కొత్త ఓట్లు చేర్పించాలని, డబుల్ ఎంట్రీలను, దొంగ ఓట్లను గుర్తించి వాటి తొలగింపుకు అధికారులపై ఒత్తిడి తేవాలన్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ఎన్నికల యుద్ధంలో సైనికుడిగా పని చేయాలని కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక పదవులతో సత్కరిస్తామన్నారు. అధికార పార్టీ నాయకుల సౌలభ్యం కోసం పోలింగ్ బూత్లను మార్చుకొని రిగ్గింగ్ చేసే అవకాశాలు ఉన్న చోట్ల పోలింగ్ బూత్ మార్పు అంశంపై అధికారులకు ఫిర్యాదు చేయాలని అధికారులు వినని పక్షంలో పోరాటం చేసి పోలింగ్ బూత్ల మార్పు అంశాన్ని అడ్డగించాలన్నారు. ప్రజలకు మేలు జరగాలంటే ఈ రాక్షస పాలన నుంచి రాష్ట్ర ప్రజలను విముక్తి చేయాలంటే మనమందరం కష్టపడి పని చేయాలని క్లస్టర్ ఇన్‌చార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జ్ బూత్ ఇన్‌చార్జ్లకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, వేల్పుల సింహాద్రియాదవ్, మండల అధ్యక్షులు పులుకురి జగయ్య, బండరుపల్లి విశేశ్వరవు, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, రాష్ట్ర బీసీ నాయకులు మద్దిరాల గంగాధర్, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కనుమూరి లక్ష్మీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అడుసుమల్లి అప్పారావు మరియు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జిలు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్‌రెడ్డిని మర్చిపోయే విధంగా జగన్ వ్యవహారం

**టిడిపి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అమీర్ అలీ**



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్:

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరిచిపోయే విధంగా జగన్ వ్యవహార శైలి ఉందని దీనిని వైసిపి శ్రేణులు గమనించాలని టిడిపి జిల్లా మైనారిటీ విభాగం నేత అమిర్‌అలీ అన్నారు. ఆదివారం పిడుగురాళ్లలో విలేకరుల సమావేశం నిర్వహించారు. శనివారం ఉత్తరాంధ్రలోని భీమిలిలో నిర్వహించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి సభ ఆధ్యాంతం జగన్మోహన్ రెడ్డి భజన చేసుకోవటమే సరిపోయింది అన్నారు. ఎన్నికల సభ అంటే మత విశ్వాసాలను దెబ్బ కొట్టే విధంగా సిలువ లాగా ఏర్పాటు చేసిన ర్యాంప్ పై నడిచి మాట్లాడటమేనా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి పాత్రధారి తాను వైఎస్ కుమారుడ్నని యాత్ర సినిమా ట్రైలర్ లో చెప్పుకుంటూ కనిపించారు. కానీ ఇప్పుడు జగన్ రెడ్డి మనసు మార్చుకున్నారు.. వైఎస్ ఎవడ్రా అన్న సినిమా డైలాగ్ తరహాలో ఆయనను స్మరించుకోవడమే మర్చిపోయారు. వైఎస్ ప్రస్తావన స్పీచుల్లో లేకపోగా.. భీమిలిలో నిర్వహించిన సభా ప్రాంగణంలో ఒక్క చోట కూడా వైఎస్ ఫోటో కనిపించలేదు. ఫ్లెక్సీల్లో కూడా వైఎస్ ఫోటో కనిపించలేదు. దీంతో వైసీపీ నేతలు కార్యకర్తలు కూడా తమ నేతలకు అహంకారం .. తండ్రిని కూడా కాదనుకునే స్థాయికి చేరిపోయిందన్న అభిప్రాయానికి వచ్చారు. ప్రచారం.. ఫ్లెక్సీలు.. ఫోటోలు.. కటౌట్లు .. ఏదైనా తాను ఒక్కడే. అదే జగన్ రెడ్డి స్టైల్. ప్రజాస్వామ్యంలో జగన్ రెడ్డి తనను తాను రాజుగా ఫీలవుతున్నారు. ప్రజలందరూ తనను వ్యక్తి పూజ చేయాలనుకుంటున్నారు. ఆయన తీరు చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆయన ఒక్కడే అంతా చేస్తున్నాడా.. పార్టీలో ఇంకెవరూ ఏమీ చేయడం లేదా అని ప్రశ్నించుకుంటున్నారు. ఈ గర్వానికి అంతం ఎంతో దూరం లేదన్న సెటైర్లు కూడా వారే వేస్తున్నార మూడు రాజధానుల పేరుతో రాజకీయం చేసి.. పబ్బం గడుపుకోవాలనుకున్నారు కానీ.. ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారు. మూడు రాజధానుల గురించి మాట్లాడితే ఎలా ఉంటుదో ఆయనకు తెలుసు. ఉత్తరాంధ్రను దోచుకున్నదంతా ప్రజల కళ్ల ముందు కనిపిస్తోంది. అందుకే జగన్ రెడ్డి పూర్తిగా తనపైకి అందరూ కలిసి వస్తున్నారని చెప్పుకుని జాలి పడండి మహాప్రభో అని వేడుకుంటున్నట్లుగా సభ పెట్టారు కానీ.. అసలు ప్రజల మూడ్ అర్థం చేసుకునే ప్రయత్నం చేయలేదు.

# చలువాది ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

## 2500వేల లీటర్ల ఉచిత మజ్జిగ, మినరల్ వాటర్ పంపిణీ



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

పట్టణంలో శ్రీసువర్చలా సమేత పంచముఖ ప్రసన్నాంజనేయ స్వామి వారి 17వ కళ్యాణ మహోత్సవము, రథోత్సవ తిరునాళ్ల సందర్భంగా స్వామి వారిని దర్శించుకొనుటకు వచ్చు వేల మంది భక్తులకు, చలువాది ఫౌండేషన్ ప్రెసిడెంట్ శివ శంకర్, చలువాది కుటుంబం తరపున ఉచిత మజ్జిగా, మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన గురజాల డిఎస్పి పల్లపురాజు చలువాది ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగా స్టాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డిఎస్పి పల్లపురాజు భక్తులకు మజ్జిగ పంపిణీ స్వయంగా అందజేశారు. ప్రతి సంవత్సరం స్వామి వారి రథోత్సవ సందర్భంగా ఖర్చు కు వెనుకాడక గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలువాది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చలువాది ముక్కుటేశ్వరరావు, చలువాది ఫౌండేషన్ ప్రెసిడెంట్ చలువాది శివశంకర్, ఫౌండేషన్ సెక్రటరీ, చలువాది శివ, పాల్గొని వచ్చిన భక్తులకు మజ్జిగ, వాటర్ బాటిల్స్ సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిందుకూరి నాగేంద్రం, పెద కొలిమి కిరణ్ కుమార్,దాసు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిసస్ట్సు యూనిటీ (ఏపిడబ్ల్యూజే యూ) యూనిటీ సభ్యులు ,టూ వీలర్ వర్కర్స్ జిల్లా ప్రెసిడెంట్ ఖాసీం,ఆడిటర్ పలపాల హనుమంతరావు, మీడియా మిత్రులు పాల్గొని సహాయసహకారాలు అందజేశారు.

## కామోత్సవ దహనం పుస్తక ఆవిష్కరణ



నరసరావుపేట మేజర్ న్యూస్

స్థానిక గాంధీ స్మారక సమితి మరియు అశ్లీలతా ప్రతిఘటన వేదిక సంయుక్తంగా ప్రచురించిన కామోత్సవ దహనం పుస్తకాన్ని స్థానిక ప్రముఖ న్యాయవాది సిహెచ్‌ఎల్ ప్రతాప్ మరియు డాక్టర్ చేకూరి గౌతమి ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖా గ్రంథాలయంలో జరిగిన ఈ సభకు ఆ పుస్తక ఎడిటర్ ఈదర గోపీచంద్ అధ్యక్షత వహించారు. బహు గ్రంథ రచయిత మరియు అశ్లీల ప్రతిఘటన ఉద్యమ వ్యవస్థాపకులలో ఒకరు అయిన సయ్యద్ నశీర్ అహ్మద్ పుస్తకాన్ని పరిచయం చేస్తూ కీలక ఉపన్యాసం చేశారు. గత 36 సం"లుగా జరిగిన నైతిక ఉద్యమాల చరిత్రలను తీసుకురావడం అభినందనీయమని వీటిని చదివి నేటి యువతరం స్ఫూర్తి పొంది నెట్టు సెల్లు సోషల్ మీడియాలలో హెచ్చరిల్లుతున్న అశ్లీలతపై పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయ అధికారిని ఎడ్లపల్లి రాధా శ్రీనాథ సాహితీ పరిషత్ నేత స్వర్ణ చినరామిరెడ్డి పలనాడు జిల్లా గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షులు పి. రామాంజనేయరెడ్డి, భారత్ బచావో నేత కోట నాయక్ చలమారెడ్డి, గంగాధర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



వినుకొండ మేజర్‌న్యూస్

పట్టణంలోని వినుకొండ వివేకానంద పాఠశాల 36వ వార్షికోత్సవంలో భాగంగా పట్టణంలోని గంగినేని గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి వేణుగోపాల్‌రావు (డీఈవో) పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక స్నేహాలు మనం ఉండే పరిసరాలను బట్టి స్నేహితులను బట్టి వారి ప్రవర్తన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు స్వామి వివేకానందుని మహాత్మా గాంధీ వంటి వారి జీవిత చరిత్రలు చదవడం ద్వారా యువత ఆలోచన విధానంలో మార్పులు వస్తాయని మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ నృత్య ప్రదర్శనలు సాంస్కృతి కార్యక్రమాలు ఫ్యాషన్ షోలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదగా బహుమతులు అందజేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివేకానంద విద్య సంస్థల చైర్మన్ సయ్యద్ రఫిక్, అహ్మద్ మరియు పాఠశాల నిర్వాహకులు సయ్యద్ అరిఫ్, వినుకొండ ఎంఈఓ జఫరుల్లా ఖాన్, అనూష, కౌన్సిలర్ భాష ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## డాక్టర్ భవనం హనుమ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం



నరసరావుపేట మేజర్‌న్యూస్

ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి కి జొన్నలగడ్డ మిత్ర బృందం ఆధ్వర్యంలో స్థానిక కాకుమాను బజారులోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని డాక్టర్ భవనం హనుమ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ హాస్పిటల్ డాక్టర్ కారసాని శ్రీనివాస డాక్టర్ రామలింగారెడ్డి, ప్రముఖఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## స్వామి వారి చిత్రపటం ఊరేగింపు



వినుకొండ మేజర్‌న్యూస్:

స్థానిక నిమ్మల బావి బజారు వాస్తవ్యులు బద్దిక రామయోగయ్య ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా శ్రీ అవధూత పొట్లపాడు రామయోగయ్య స్వామి తిరుణాలను పురస్కరించుకొని స్వామివారి చిత్రపటమును ఊరేగింపుగా పట్టణ పురవీధులలో భక్తుల దర్శనం ఏర్పాటుచేసి కార్యక్రమమునకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన ప్రధాన సేవకులు జాజులు మాల్యాద్రి స్వామి వారి జెండాను ఊపి ఊరేగింపును ప్రారంభించారు. అదేవిధంగా 16వ వార్డు కౌన్సిలర్ సానాల పుల్లయ్య దంపతులు వార్డు కౌన్సిలర్ కొబ్బరికాయను కొట్టి స్వామివారి ఊరేగింపును ముందుకు నడిపించారు. ఊరేగింపు నిమ్మల భావి బజారు నుండి కందుకూరి అంకమ్మ తల్లి దేవస్థానం నుండి అమ్మవారు శ్రీ వాసవి కన్యకా అమ్మవారి దేవస్థానం మీదగా అక్కడనుండి మెయిన్ బజార్ రంగనాయక స్వామి దేవస్థానం అక్కడనుండి శివయ్య స్తూపం నుండి పాత మార్కెట్ బజార్ శివాలయం మీదగా బోసు బొమ్మ సెంటర్ పప్పు బజార్ నుండి దేవస్థానం వరకు స్వామివారి ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు స్వామికి నిండు బిందెలతో వారు పోసి కొబ్బరికాయలు కొట్టే హారతులు సమర్పించారు మేళతాళాలతో ఈ ఉత్సవం కనుల పండగగా నిర్వహించారు కార్యక్రమంలో బత్తిక నరసింహారావు జాజుల మాల్యాద్రి బత్తుల శ్రీనివాసరావు సానాల పుల్లయ్య గురవయ్య దానయ్య అంకమ్మరావు నాగలక్ష్మి బుజ్జి ప్రశాంతి మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పట్టణంలో తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

DSC, TET,SSC,RRB,Police APPSC,TSPSC, Other Competitive Exams

# జనరల్ సైన్స్

- విటమిన్‌లను కనుగొని, వాటికి విటమిన్ అని ఫంక్ అనే శాస్త్రవేత్త పేరుపెట్టారు.
- నీళ్లలో కరిగే విటమిన్లు
  1) బి.కాంప్లెక్స్ విటమిన్స్
  2) సి విటమన్
- కొవ్వులో కరిగే విటమిన్లు : A, D, E, K విటమిన్లు
- A విటమిన్‌ను ఏంటిగ్జిరాప్తాల్మిక్ విటమిన్ అని కూడా అంటారు.
- A విటమిన్‌ను రసాయనికంగా రెటినాల్ అంటారు.
- A విటమిన్ లోపం వలన రే చీకటి, గ్జిరాప్తాల్మియా (పొడి కండ్లు) అనే వ్యాధులు వస్తాయి. మరియు కంటి చూపు మందగించును.
- A విటమిన్ క్యారెట్‌లో అధికంగా ఉంటుంది.
- B1 విటమిన్‌ను రసాయనికంగా థయమిన్ అని అంటారు.
- B1 విటమిన్‌ను Anti Beriberi మరియు నూరెటిక్ అని కూడా అంటారు.
- B1 విటమిన్ లోపం వల్ల బెరి బెరి అనే వ్యాధి వస్తుంది.
- B1 విటమిన్ వరి, గోధుమ వంటి ధాన్యాల పైపొరలలో ఉంటుంది.
- B2 విటమిన్‌ను రైబోఫ్లావిన్ అని రసాయనికంగా పిలుస్తారు.
- B2 విటమిన్ లోపం వలనల కిలోసిస్, గ్లాసైటిస్ అనే వ్యాధులు వస్తాయి.
- B3 విటమిన్‌ను రసాయనికంగా నియాసిన్ లేదా నికోటినిక్ ఆమ్లం అని అంటారు.
- విటమిన్ B3 లోపం వలన పెల్లగ్రా అనే చర్మ వ్యాధి వస్తుంది.
- విటమిన్ B5 ని రసాయనికంగా పాంథనోయిక్ ఆమ్లం అని అంటారు.
- విటమిన్ B6 ని రసాయనికంగా పెరిడాక్సిన్ అని అంటారు.
- విటమిన్ B7 ని రసాయనికంగా బయోటిన్ అని అంటారు.
- విటమిన్ K రక్తం గడ్డకట్టడానికి సహాయపడుతుంది.
- K విటమిన్‌ను ఆపరేషన్‌కు ముందు రోగికి ఇస్తారు.
- 1900 సంవత్సరంలో కార్ల్ లాండ్ స్టీనర్ అనే శాస్త్ర వేత్త రక్త వర్గాలను గుర్తించాడు. అందువలన అతని రక్తవర్గాల పితామహుడు అని అంటారు.
- స్టర్ల్ అనే శాస్త్రవేత్త AB అనే రక్త వర్గాన్ని గుర్తించాడు.
- O గ్రూప్‌ను విశ్వదాత అని AB గ్రూప్‌ను విశ్వగ్రహీత అని అంటారు.
- రక్తం గడ్డ కట్టకపోవడాన్ని హిమోఫిలియా అని అంటారు.
- ఆకుపచ్చ ఎరుపు వర్ణాల మధ్య వత్యాసాన్ని గుర్తించలేక పోవడాన్ని వర్ణ అంధత్వం అని అంటారు.
- Rh కారకాన్ని రీసస్ కోతిలో గుర్తించారు.
- Rh ప్రతిజనకం కారణంగా శిశువు మరణించడాన్ని ఎరిత్రోబ్లాస్టోసిస్ ఫిటాలసిస్ అని అంటారు.
- మానవునిలోని క్రోమోజోమ్‌ల సంఖ్య 46 లేదా 23 జతలు.
- మెదడులో పెద్దభాగం మస్తిష్క అర్ధగోళాలు.
- మెదడును వెన్నుపామును కలిపి కేంద్రనాడి మండలం అంటారు.
- మస్తిష్కంలో తెలివితేటలు, జ్ఞాపకశక్తి, కంటిచూపు, వాక్, స్పర్శకు సంబంధించిన జ్ఞానేంద్రియాలు ఉంటాయి.
- అనుమస్తిష్కం శరీరాన్ని సమతాస్థితిలో ఉంచుతుంది.
- 1990-2000 దశాబ్దాన్ని బ్రెయిన్ డికేడ్ అని అంటారు.
- నాడీ కణాలకు విభజన శక్తి ఉండదు.
- నిస్సల్స్ కణికలు నాడీ కణాలలో మాత్రమే ఉంటాయి.
- మయలిన్ తొడుగు నాడీ కణాలకు ఉంటుంది.
- పోలియో వ్యాధి వలన చాలక నాడులు నశిస్తాయి.
- మానవునిలో 12 జతల కపాల నాడులు ఉన్నాయి.
- మానవునిలో 31 జతల వెన్ను నాడులు ఉన్నాయి.
- కపాల నాడులలో 10వ జత పెద్దగా ఉండును. దీనిని వేగస్ నాడి అని అంటారు.



- అమోడిన్ లోపం వలన గయిటర్ అనే వ్యాధి వస్తుంది.
- పెద్దవారిలో 32 దంతాలుంటాయి.
- చిన్న పిల్లలలో పాలపళ్లు 20 ఉంటాయి.
- లాలాజలంలో టయలిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది పిండి పదార్థాలను మాల్టోజ్ చక్కెరలుగా మార్చును.
- జీర్ణాశయంలో పెప్సిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌లను ప్రోటిమోజ్‌లు, పెప్టోన్‌లుగా మార్చును.
- ఆకులలోని హరితరేణువులలో క్లోరోఫిల్ సూర్యకాంతి సమక్షంలో ఏ2 ని ఉపయోగించుకొని పిండి పదార్థాలను తయారు చేసుకోవడాన్ని కిరణజన్య సంయోగక్రియ అని అంటారు.
- ఆరోగ్యవంతమైన మానవుని శరీర ఉష్ణోగ్రత 98.4°F
- మానవునిలో 22 జతల అటాజోమ్‌లు, ఒక జత అల్లోజోమ్స్ లేదా Sex Chromosomes ఉంటాయి.
- స్త్రీలలో Sex Chromosomes XX మరియు పురుషులలో XY అనే క్రోమోజోమ్‌లు ఉంటాయి.
- వ్యవసాయరంగంలో పరిశోధనకు బోర్లాగ్ బహుమతి ఇస్తారు.
- బోదకాలు లేదా ఫైలేరియా అనే వ్యాధి క్యూలెక్స్ అనే దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది.
- బోదకాలు వ్యాధి కారకం ఉకరేరియా బ్రాంక్రాఫ్టి
- జీవ పరిణామ సిద్ధాంతాన్ని డార్విన్ ప్రతిపాదించారు.
- కాండం నందలి వార్షిక వలయాల ఆధారంగా వృక్షాల వయస్సును లెక్కిస్తారు.
- పొటాషియం లోపం వలన హైపోకిలిమియా అనే వ్యాధి వస్తుంది.
- సోడియం లోపం వలన హైపోనెట్రిమియా అనే వ్యాధి వస్తుంది.
- వాతావరణంలో 78% నైట్రోజన్, 21 % ఆక్సిజన్, 0.03% ఇ2ఉన్నాయి.
- క్లోరిన్ అనే వాయువు వాతావరణంలో స్వేచ్ఛాస్థితిలో లేదు.
- హరిత గృహ ప్రభావం $CO_2$, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్‌ల వలన కలుగును.
- ఓజోన్ పొర స్ట్రాటో ఆవరణంలో ఉంటుంది.

## వర్ణ అంధత్వం గల వ్యక్తి ఏ రెండు రంగుల మధ్య తేడాను గుర్తించ లేడు..?

- విటమిన్ B9 ని రసాయనికంగా ఫోలిక్ ఆమ్లం అని అంటారు.
- విటమిన్ B12 ని రసాయనికంగా సైనకోబాలమిన్ అని అంటారు.
- విటమిన్ B12 కోబాల్ట్‌ను కలిగి ఉండి నీలి వర్ణంలో ఉంటుంది.
- విటమిన్ C ని రసాయనికంగా ఆస్కార్బిక్ ఆమ్లం అని అంటారు.
- విటమిన్ C లోపం వలన స్కర్వీ అనే వ్యాధి వస్తుంది.
- విటమిన్ C అధికంగా ఉసిరిలో లభిస్తుంది.
- విటమిన్ D ని రసాయనికంగా కాల్సిఫెరాల్ అని అంటారు.
- విటమిన్ D లోపం వల్ల పిల్లల్లో రికెట్స్ మరియు పెద్దలలో ఆస్టిమో మలేషియా అనే వ్యాధి వస్తుంది.
- మానవుని చర్మంలో ఉండే ఎర్గోస్టిరిల్ అనే పదార్థం సూర్యరశ్మి సమక్షంలో విటమిన్ D గా మారును. అందువలన విటమిన్ D ని Sunshine vitamin అని కూడా అంటారు.
- విటమిన్ E ని రసాయనికంగా టొకోఫెరాల్ అని అంటారు.
- విటమిన్ E లోపం వలన పురుషులలో వంధ్యత్వం స్త్రీలలో గర్భస్రావం కలుగుతుంది.
- విటమిన్ E ను యాంటిస్టెరిలిటి విటమిన్ లేదా వంధ్యత్వ నివారణ విటమిన్ అని అంటారు.
- K విటమిన్‌ను రసాయనికంగా ఫిల్లోక్వినోన్ అని అంటారు.
- మెండల్ అనువంశిక సిద్ధాంతాలను బఠాని మొక్క ద్వారా నిరూపించారు.
- బఠాని మొక్క శాస్త్రీయ నామం పైసమ్ సటైవమ్
- జన్యుశాస్త్ర పితామహుడు : గ్రెగర్ మెండల్
- జన్యురూపం, దృశ్యరూపం అని జాన్సన్ అనే శాస్త్రవేత్త పేరుపెట్టారు.
- మానవ శరీర నిర్మాణం గురించి తెలిపే శాస్త్రాన్ని Anotomy లేదా అంతర్‌నిర్మాణ శాస్త్రం అని అంటారు.
- శరీర ధర్మ క్రమాలను గూర్చి అధ్యయనం చేయు శాస్త్రాన్ని Physiology లేదా శరీర ధర్మశాస్త్రం అని అంటారు.
- మానవుని శరీరంలో 206 ఎముకలుంటాయి.
- కపాలంలో 8 ఎమకలుంటాయి.
- పుర్రెలో 22 ఎముకలుంటాయి.
- వెన్నెపూసలో పెద్దవారిలో 26 ఎముకలు, చిన్న పిల్లల్లో 33 ఉంటాయి.
- మానవ గుండె నిమిషానికి 72 (లేదా) 70-80 సార్లు కొట్టుకుంటుంది.
- మొట్ట మొదటిసారిగా గుండె మార్పిడి చికిత్స చేసింది క్రిస్టియన్ బెర్నాడ్
- భారతదేశంలో మొట్టమొదటి సారిగా గుండె మార్పిడి చికిత్స చేసింది డా॥ వేణుగోపాల్.
- మెదడు గూర్చి అధ్యయనం చేయడాన్ని ప్రేనాలజి అని అంటారు.
- మెదడు బరువు 1350 గ్రాములు.
- మానవునిలో అతి పెద్ద గ్రంథి కాలేయం
- మానవునిలో అతి పెద్ద అంతః స్రావక గ్రంథి అవటు గ్రంథి.
- ఇన్సులిన్ లోపం వలన డయబెటిస్ మిలిటస్ అనే వ్యాధి వస్తుంది.
- వ్యాసోప్రెసిన్ అనే హార్మోన్ లోపం వలన డయబెటిస్ ఇన్‌సిఫడస్ అనే వ్యాధి వస్తుంది.
- ఆక్సిటాసిన్ అనే హార్మోన్ ప్రసవంలో సహాయపడుతుంది.
- పియూషగ్రంథి హార్మోన్(పెరుగుదల హార్మోన్) అధికంగా స్రవించడం వల్ల పెద్దలలో Acromegaly, పిల్లలలో జైగాంటిజం అనే వ్యాధులు వస్తాయి.
- పియూష హార్మోన్ తక్కువగా స్రవించడం వల్లన పెద్దలలో సైమాండ్స్ మరియు పిల్లలలో మరగుజ్జుతనం అనే వ్యాధులు వస్తాయి.
- ఆదివృక్క గ్రంథులు మూత్రపిండాలపైన ఉంటాయి.
- ఎడ్రినలిన్ అనే హార్మోన్‌ను ఆధివృక్క గ్రంథులు స్రవిస్తాయి.
- ఎడ్రినలిన్ అనే హార్మోన్‌ను పోరాట లేదా పలాయన హార్మోన్ అని అంటారు.
- ఎడ్రినలిన్ లోపం వలన ఎడిసెన్స్ అనే వ్యాధి వస్తుంది.
- పార్శ్వ అవటుగ్రంథులు పారాథార్మోన్ అనే హార్మోన్‌ను ఉత్పత్తి చేయును.
- పారాథార్మోన్ అనే హార్మోన్ రక్తంలోని కాల్షియం, పాస్ఫేట్‌ల స్థాయిని క్రమబద్ధీకరిస్తుంది.
- అవటుగ్రంథి గొంతుభాగంలో ఉంటుంది.
- ఓజోన్ పొర సూర్యుని నుండి వచ్చు అతి నీలాలోహిత కిరణాలను శోషించుకుంటుంది.
- ఓజోన్ పొర క్లోరోఫ్లోరోకార్బన్‌ల వలన దెబ్బతింటుంది.
- పత్తి పరిశ్రమలలో పనిచేసే వారికి పత్తివలన బిస్సినోసిస్ అనే వ్యాధి వస్తుంది.
- 1984లో భోపాల్ యూనియన్ కార్బైడ్ కర్మాగారంలో మిథైల్ ఐసోసైనేట్ వెలువడింది.
- త్రాగునీటిలో ఫ్లోరిన్ శాతం అధికంగా ఉండడం వలన ఫ్లోరోసిస్ అనే వ్యాధి వస్తుంది.
- కిరణజన్య సంయోగక్రియ రసాయనికంగా క్షయకరణచర్య.
- క్లోరోఫిల్‌లో మెగ్నిషియం ఉంటుంది.
- పట్టు పురుగు ఆహారం మల్బరి ఆకులు.
- అత్యుత్తమమైన పట్టు మల్బరి పట్టు.
- పట్టు పురుగుల పెంపకాన్ని సెరీ కల్చర్ అంటారు.
- తేనెటీగల పెంపకాన్ని ఎపికల్చర్ అంటారు.

### యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంబీఏ

మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్‌ఆర్ బిజినెస్ అనలిటిక్స్, బ్యాంకింగ్ తదితర ప్రవేశాలకు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రకటన విడుదల చేసింది. క్యాట్ - 2023 స్కోర్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఎంబీఏ కోర్సు కాలవ్యవధి : రెండేండ్లు
చివరితేదీ : జనవరి 31
వెబ్‌సైట్ : https://uohyd.ac.in/




# విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్‌హెచ్‌ఏఐలో 60 డిప్యూటీ మేనేజర్ పోస్టులు

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన డిప్యూటీ మేనేజర్ పోస్టుల భర్తీకి భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) ప్రకటన విడుదల చేసింది.

మొత్తం పోస్టులు : 60 డిప్యూటీ మేనేజర్ (టెక్నికల్)

అర్హతలు : దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లేదా ఇన్‌స్టిట్యూట్ నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 30 ఏళ్లు మించకూడదు.

జీతం: నెలకు రూ.15,600 నుంచి రూ. 39,100.

ఎంపిక: యూపీఎస్సీ 2023లో నిర్వహించిన ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, పర్సనాలిటీ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

ఆన్‌లైన్‌దరఖాస్తు చివరి తేది: ఫిబ్రవరి 15,2024.

### శిక్షణ కేంద్రాలకు నూతన మార్గదర్శకాలు

దేశవ్యాప్తంగా వివిధ కోర్సులకు ప్రవేశ పరీక్షలు, ఉద్యోగార్హత పరీక్షల కోసం అభ్యర్థులకు శిక్షణ ఇచ్చే కేంద్రాలకు కేంద్ర విద్యాశాఖ నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యార్థుల ఆత్మహత్యలు నివారించటంతో పాటు వారికి సరైన సౌకర్యాలు కల్పించటం, బోధన విధానాలు మెరుగుపర్చటం, అధిక రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేసేందుకు వీటిని రూపొందించింది.

- సెకండరీ పాఠశాల విద్య పూర్తిచేసిన వారిని మాత్రమే కోచింగ్ కోసం పేరు నమోదుకు అనుమతించాలి, 16 ఏళ్లలోపు వారిని చేర్చుకోరాదు.
- శిక్షణ కేంద్రాల్లో అర్హులైన సిబ్బందిని నియమించుకోవాలి, వారు డిగ్రీ పూర్తి చేసి ఉండాలి.
- విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించేలా ర్యాంకులు, మార్కుల గురించి ఎలాంటి హామీలు ఇవ్వకూడదని హెచ్చరించింది.
- సిబ్బంది అర్హత, కోచింగ్ సెంటర్ వివరాలు, శిక్షణ అందించే కోర్సులు, వసతి సౌకర్యాలు, ఫీజు రీఫండ్ సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని తెలిపింది.
- ఫలితాలపై మోసపూరిత ప్రకటనలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటారు.
- కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థులకు చాలినంత స్థలం కేటాయించాలని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది.
- అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ నష్టం నివారించేందుకు భద్రత ప్రమాణాలు పాటించాలి.
- శిక్షణ ఇచ్చే వ్యక్తి లేదా సంస్థ కోచింగ్ ప్రారంభించిన మూడు నెలల్లో కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలలి.
- మార్గదర్శకాలకు విరుద్ధంగా నిర్వహిస్తే గుర్తింపు రద్దు చేసి తగిన చర్యలు తీసుకుంటారు.
- విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌తో పాటు మానసిక ఒత్తిడిని అధిగమించేలా కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలి.

### తెలంగాణ ఆర్టీసీలో 150 గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్ పోస్టులు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ టీఎస్‌ఆర్టీసీ రీజియన్ల (డిపో) లలో నాన్ ఇంజినీరింగ్ విభాగంలో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ శిక్షణ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. నాన్ ఇంజినీరింగ్ విభాగానికి బీఏ, బీకాం, బీబీఏ, బీసీఏ అర్హత కలిగిన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 150 అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనున్నారు.




- 2018, 2019, 2020, 2021, 2022, 2023 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.
- దరఖాస్తు దారుల వయోపరిమితి 21 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. అప్రెంటిస్ శిక్షణ వ్యవధి మూడేళ్లు ఉంటుంది.
- అర్హత కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో ఫిబ్రవరి 16, 2024వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.
- విద్యార్హతలు, ధ్రువపత్రాల పరిశీలన, స్థానికత, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి మొదటి, రెండు, మూడు సంవత్సరాలకు వరుసగా నెలకు రూ.15000, రూ.16000, రూ.17000ల చొప్పున ప్రతి నెలా స్టైపెండ్ ఇస్తారు.
- దరఖాస్తు సమర్పణకు ముందు www.nats.education.gov.in వెబ్‌సైట్‌లో అభ్యర్థులు వివరాలను నమోదు చేసుకోవాలి.

### జేఈఈ మెయిన్ పేపర్ 2 అడ్మిట్ కార్డులు విడుదల..

జేఈఈ మెయిన్ సెషన్ 1 పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. బీఆర్క్, బీ ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థుల అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేసి సబ్‌మిట్ చేయడం ద్వారా అడ్మిట్‌కార్డుల్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వివరించింది. బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పేపర్ -1కు సంబంధించిన అడ్మిట్ కార్డులు ఇంకా విడుదల కాలేదు. పరీక్ష రోజుకు 3 రోజుల ముందు నుంచి పేపర్ 1 అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఎన్‌టీఏ ప్రకటిం చింది. దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జనవరి 24, 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. దేశ వ్యాప్తంగా దాదాపు 12.30లక్షల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకు న్నారు. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన వారిలో దాదాపు 2.5 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అనుమతిస్తారు.

### తెలంగాణ మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలు

తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ గురుకులాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి 5,6,7,8 తరగతులు, ఇంటర్ మొదటి ఏడాదిలో ప్రవేశాలకు హైదరాబాద్‌లోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (టీఎంఆర్‌ఈఐఎస్) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సీవోఈ (సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్) కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మైనారిటీ గురుకుల పాఠశాలల్లో అయిదో తరగతి ప్రవేశాలతోపాటు మైనారిటీ గురుకుల పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్లలో అడ్మిషన్లు, మైనారిటీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్, ఒకేషనల్, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. తరగతిని బట్టి వాటికి ముందున్న 4, 5, 6, 7, 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ.2 లక్షలకు మించకుండా ఉండాలి. 040 23437909కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభ తేదీ: జనవరి 17, 2024.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: ఫిబ్రవరి 6, 2024.
- అభ్యర్థుల ఎంపిక, ధ్రువపత్రాల పరిశీలన తేదీలు: ఏప్రిల్ 24, నుంచి 30 వరకు 2024 (5వ నుంచి ఎనిమిదో తరగతులకు)
- ఇంటర్మీడియట్‌కు అభ్యర్థుల ఎంపిక, ధ్రువపత్రాల పరిశీలన తేదీలు: మే 1 నుంచి మే 10 వరకు.
- ప్రవేశ పరీక్ష తేదీ (సీవోఈ): ఫిబ్రవరి 25, 2024.

### హైకోర్టులో ఉద్యోగాల భర్తికి నోటిఫికేషన్

ఏపీ స్టేట్ జ్యుడీషియల్ సర్వీసెస్‌లో భాగంగా 39 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి అసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 31 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు. అర్హత- లా లో డిగ్రీ పట్టా పొంది ఉండాలి. వయసు 35 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్ల మినహాయింపు, దివ్యాంగులకు పదేళ్ల మినహాయింపు ఉంటుంది.

అప్లికేషన్ ఆన్లైన్లో మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది. జనరల్ క్యాటగిరీ అభ్యర్థులు దరఖాస్తుకు రూ. 1500 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రిజర్వేషన్ క్యాటగిరీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు రూ. 750 చెల్లించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తుకు గడువు 2024 జనవరి 31 నుంచి 2024 మార్చి 1 వరకూ ఉంది. ఈ ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి ఎంపిక ప్రక్రియ స్క్రీనింగ్ టెస్ట్, రాత పరీక్ష, వైవా, వాయిస్ టెస్ట్ ఇలా వివిధ దశల్లో నిర్వహిస్తారు. వీటన్నింటిలో మంచి ప్రతిభ కనబరిచిన వారితో తుది జాబితాను విడుదల చేసి నియమిస్తారు. కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష 2024 ఏప్రిల్ 13న ఉంటుంది.పరీక్ష కేంద్రాలు గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖలో ఉంటాయి.

## రైల్వేలో 5696 అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాలు..



దేశవ్యాప్తంగా అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రంగం సిద్ధమైంది. మొత్తం 5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులను భర్తీ చేసేందుకు భారతీయ రైల్వే శాఖ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మెట్రిక్యులేషన్‌తో పాటు సంబంధిత ట్రేడులో ఐటీఐ లేదా మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసి ఉండాలి.

రాత పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్, కంప్యూటర్ బెస్డ్ టెస్ట్ ద్వారా ఎంపిక ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ జనవరి 20 నుంచి ప్రారంభంకానుండగా.. ఫిబ్రవరి 19 వరకు ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం పోస్టులు : 5,696

అసిస్టెంట్ లోకో పైలట్

రీజియన్లు: జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్ తదితరాలు.

అర్హతలు : మెట్రిక్యులేషన్‌తో పాటు సంబంధిత ట్రేడులో ఐటీఐ లేదా మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసి ఉండాలి.

ఎంపిక : రాత పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్, కంప్యూటర్ బెస్డ్ టెస్ట్ ద్వారా ఎంపిక ఉంటుంది.

వయసు: 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.

దరఖాస్తు : ఆన్‌లైన్‌లో

దరఖాస్తు ప్రారంభం : జనవరి 20

దరఖాస్తు చివరి తేది: ఫిబ్రవరి 19

వెబ్‌సైట్ : https://indianrailways.gov.in/

## సీఆర్‌పీఎఫ్'లో కానిస్టేబుల్ ఉద్యోగాలు..



కేంద్ర హోంశాఖ పరిధిలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) స్పోర్ట్స్ కోటా కింద గ్రూప్ 'సి' విభాగంలోని కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 169 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. పదోతరగతి ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. అలాగే సంబంధిత క్రీడాంశాల్లో అర్హత సాధించి ఉండాలి. స్పోర్ట్స్ ట్రయల్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరల ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఇక ఎంపికైన అభ్యర్థులు భారతదేశంలోని వివిధ ప్రాంతల్లో పని చేయవలసి ఉంటుంది.

మొత్తం కానిస్టేబుల్ పోస్టులు : 169

క్రీడా విభాగాలు : షూటింగ్, బాక్సింగ్, అథ్లెటిక్స్, ఆర్చరీ, రెజ్లింగ్ ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్, తైక్వాండో, వాటర్ స్పోర్ట్స్ కయాక్, కానో, జిమ్నాస్టిక్, జూడో, వుషు తదితరాలు.

జీతం : రూ.21,700 నుంచి 69,100 వరకు

అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. అలాగే సంబంధిత క్రీడాంశాల్లో అర్హత సాధించి ఉండాలి.

వయోపరిమితి: ఫిబ్రవరి 15 (2024) నాటికి 18 నుంచి 23 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఎంపిక ప్రక్రియ: స్పోర్ట్స్ ట్రయల్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాలు

దరఖాస్తు రుసుము: రూ.100

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 15

వెబ్‌సైట్: www.crpf.nic.in

## వినుకొండలో వికసిత భారత్ యాత్ర



వినుకొండ మేజర్‌న్యూస్

పురపాలక సంఘ కార్యాలయం వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వారిచే అమలు పరచబడుతున్న పథకములపై ప్రజలకు అవగాహన కల్పించుటకు గాను వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వినుకొండ పురపాలక సంఘ పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల కు బస్టాండ్ వద్ద మరియు సాయంత్రం నాలుగు గంటలకు వినుకొండ ఎంపీడీవో కార్యాలయం వద్ద సభ ఏర్పాటు చేసి మొబైల్ వ్యాన్ నందు ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు ద్వారా చేసి ప్రజలకు అవగాహన కల్పించుట జరిగినది సదర కార్యక్రమం నందు కమిషనర్ పి వెంకయ్య మేనేజర్ కే శ్రీనివాసరావు వినుకొండ బిజెపి పార్టీ నాయకులు జిల్లా ప్రధానకార్యదర్శి మేడం రమేష్ ఎర్రగొండ పాలెం బిజెపి పార్టీ ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరరావు వినుకొండ పట్టణ అధ్యక్షుడు రాఘవ సుజాత మెప్మా సిబ్బంది పురపాలక సిబ్బంది మరియు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## భవిష్యత్ గ్యారెంటీ పేరుతో టిడిపి విస్తృత ప్రచారం



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్

5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడానికి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన తొలి మ్యానిఫెస్టో "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా, మహిళలకు సంబంధించిన పథకాలు "ఆడబిడ్డ నిధి", "తల్లికి వందనం", "దీపం", "ఉచితబస్సు ప్రయాణం" వంటి పథకాలను మహిళలకు వివరించడానికి పిడుగురాళ్ల పట్టణ 5 వ వార్డ్ ఆర్ ఆర్ సెంటర్లో "మహాశక్తి" కార్యక్రమాన్ని పిడుగురాళ్ల పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు చల్లగుండ్ల సీత ప్రారంభించారు.

**మహాశక్తి పథకం :**

18 ఏళ్ళు నిండిన స్త్రీకి ఆడబిడ్డ కింద నెలకు రూ.1500 లు.

"తల్లికి వందనం" పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000 లు

"దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం.

"ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం.

ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల సీత, చల్లా అంజమ్మ, ఉన్నం భారతి శారద ఉన్నంలింగావతి, కోమటినేని లక్ష్మి,దియ్య విజయ , జొన్నలగడ్డ లక్ష్మి, 5 వ వార్డు ఇంచార్జి కందిమళ్ల శ్రీనివాసరావు, చాట్ల సునీల్ దున్న నాగరాజు,మలసాని శ్రీకాంత్ ,కాటుపల్లి కుమార్, వీరాంజనేయులు,హరికృష్ణ, బూత్ ఇన్చార్జి, ఐ టి డి పి, మరియు మండల, గ్రామ, వార్డు, పట్టణ స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్నటువంటి మహిళా నాయకులు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# జగన్‌రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం

### కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టిడిపి- జనసేన గెలుపు ఖాయం
### కొత్త పన్నులతో ప్రజల రక్తాన్ని జలగలా పీల్చిన సైకో జగన్ రెడ్డి
### అరాచక పాలనకు స్వస్తి చెప్పేందుకు ప్రజల సిద్ధం
### పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



వినుకొండ మేజర్‌న్యూస్

జగన్ రెడ్డి అహంకారానికి, వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కార్మికులు, కర్షకులు, ప్రభుత్వ ఉద్యోగులు అన్ని వర్గాలు సిద్ధమయ్యారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యుద్ధం మొదలైందని కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టిడిపి జనసేన సంయుక్తంగా విజయం సాధిస్తుందని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఇలాంటి పార్టీ అవసరం లేదని ప్రజలు నిర్ణయానికి వచ్చారన్నారు. ప్రజలపై కొత్త పనులు భారం మోపి ప్రజల రక్తాన్ని జలగల పీల్చారని ఆయన విమర్శించారు. టిడిపి పాలనలో లేని అప్పులు నేడు రాష్ట్రం అప్పల హుబిల కోరికపోయి ఇన్ని కష్టాలు ఎందుకు వచ్చాయి అనేది ప్రజల ఆలోచిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ బాధితులు రైతులు, నిరుద్యోగులు, మహిళలు టిడిపికి స్టార్ క్యాంపెనర్లు అని అన్నారు. ఒకప్పుడు 200 రూపాయలు ఉన్న విద్యుత్ బిల్లులు ఎప్పుడు ఐదు రెట్లకు పెంచి దోచుకుంటున్నారని అన్నారు. మద్యం, నిత్యవసర వస్తువులు ధరలు, ఆర్టీసీ బస్సులు చార్జీలను పెంచుతూ ప్రజలను దోపిడీ చేశారని , టిడిపి పాలనలో అందరికీ ఉచితంగా ఇచ్చిన ఇసుక నేడు సామాన్యులకు అందనంత ధరకు చేరిపోయి వైసిపి ఇసుక దోపిడీ చేస్తుందని అన్నారు. వైసిపి అసమర్థపాలనతో అప్పులు పెరిగి వాటికి వడ్డీలు భారంగా పెరిగి ఆ భారం ప్రజలపై పడుతుందన్నారు.

జగన్ రెడ్డి భూ సర్వే చేసి ప్రజల భూములను లాక్కోవాలని పథకం వేశాడని విమర్శించారు. వైసీపీ నాసిరకం మద్యం వలన 35 లక్షల మందికి పైగా ప్రజలు ఆసుపత్రులు పాలై, 30 వేల మంది పైగా మద్యంతో మరణించారని తెలిపారు. జగన్ రెడ్డి సీట్లను అభ్యర్థులకు ప్రకటిస్తుంటే అభ్యర్థులు మాత్రం వైసిపిని వదిలిపెట్టి పోతున్నారని అన్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎంపీలు వైసీపీని వదిలి వెళ్లారని రానున్న ఎన్నికల్లో ఈ వైకాపా ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజల సిద్ధమయ్యారని తెలిపారు.

# నరసరావుపేటలో వడియరాజ్ చైతన్య సదస్సు

### బిఎస్.ఎన్.ఎన్ కళాశాల నుండి బత్తిన గార్డెన్స్ వరకు ర్యాలీ





నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేట పట్టణంలో పల్నాడు జిల్లా టీడీపీ వడియరాజు సాధికార సమితి ఆధ్వర్యంలో ఆదివారం వడియ రాజ్ చైతన్య సదస్సు నిర్వహించారు.ఈ చైతన్య సదస్సుకు పల్నాడు జిల్లా నలుమూలల నుంచి వడియ రాజు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఎస్.ఎన్.ఎన్ కళాశాల నుండి బత్తిన గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని పోలీసులు ర్యాలీని పట్టణంలో మెయిన్ రహదారి కాకుండా ఫ్లైఓవర్ కింద అండర్ గ్రౌండ్ రహదారి నుంచి డైవర్షన్ చేశారు. దాంతో పోలీసులు కి ర్యాలీలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులకి స్వల్ప విభాగం తలెత్తింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు,పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు జీ.వి ఆంజనేయులు,నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ అరవింద బాబు,మాచర్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి, బీసీ ఫెడరేషన్ చైర్మన్, వీరంకి గురు మూర్తి,వడ్డెర సాధికారి సమితి కన్వీనర్ వెంకట,టీడీపీ రాష్ట్ర కార్యదర్శిలు తురక వీరస్వామి,గోనుగుంట్ల కోటేశ్వరరావు,జోనల్ త్రి ఫర్ నెట్ తమ్మిశెట్టి రమాదేవి,వడ్డెర జిల్లా నాయకులు తిరుమలకొండ నరసింహారావు, వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు,రాష్ట్ర కార్యదర్శి దేవల మురళి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ, టీడీపీ నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ బీసీల ఐక్యతను చూసి నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని పోలీసులను అడ్డుపెట్టుకొని బీసీలను బెదిరించాలని గోపిరెడ్డి ప్రయత్నిస్తున్నారని గోపిరెడ్డి ఉడతవుపులకు బీసీలు బెదరని పోలీసుల్ని పెట్టుకున్న వైసీపీ గూండాలను పెట్టుకున్న గోపిరెడ్డి ఓటమి తధ్యమన్నారు.పోలీసులు పద్ధతి మార్చుకోవాలని గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాటలు విని ర్యాలీని అడ్డగిస్తే సహించనని పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.వైసీపీ విభజించి పాలించె సూత్రమని బీసీ కులాలను విడదీసి రాజకీయ లబ్ధి పొందాలని కుట్ర చేస్తుందన్నారు.బీసీ కులాలన్నీ కుల పరంగా విడిపోకుండా ఐక్యంగా ఉండి హక్కులు సాధించు కోవాలన్నారు.ఏ కులంలో ఉన్న నాయకుడు ఆ కుల అభివృద్ధికి దోదం చేయాలన్నారు. కులం,మతం,మీద ఏ రాజకీయ పార్టీ మనవడు సాధించలేదని అన్ని కులాలు మతాలు కలిస్తేనే ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.బీసీ కులాలన్ని ఐక్యంగా ఉండా లని బీసీల రాజకీయ ఎదుగుదలకు సహకరించే తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని బీసీలు రాజకీయ పదవులు పొందాలన్నారు.బీసీలకు రాజ్యాధికారం అనే ఆకాంక్ష తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కార్యకర్తలుగా ఉన్న బీసీలను నాయకులు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది అన్నారు.వైసీపీ పాలన బీసీ నాయకుల కార్యకర్తల పాలిట శాపంగా మారిందన్నారు.జిల్లాలో అనేక మంది బీసీ నాయకుల



పై తప్పుడు కేసులు పెట్టి బీసీ నాయకత్వాన్ని బలహీన పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు లేని కార్పొరేషన్ తో బిసి ఆర్థిక ఎదుగుదలను అణిచివేచారని అరవిందబాబు మండి పడ్డారు. జగన్ రెడ్డి లాంటి అవినీతి అక్రమార్కులను ముఖ్యమంత్రులు చేస్తే ప్రశ్నించే బలహీన వర్గ నాయకుల పై అక్రమ కేసులు పెట్టి పైశాచి ఆనందం పొందుతుంటారని డా॥చదలవాడ ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ని జైల్లో పెట్టి కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడిన జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలకు వ్యతిరేకంగా చంద్రబాబుకు మద్దతు తెలిపిన పవన్ కళ్యాణ్ ను గౌరవించవలసిన బాధ్యత మనందరి పై ఉందని కార్యకర్తలకు సూచించారు. బీసీలకు చంద్రబాబు నాయుడు అవకాశాలు కల్పిస్తూ వచ్చారని నరసరావు పేట నియోజకవర్గనికి బీసీ బిడ్డనైన నాకు అవకాశం కల్పించారని గెలిపించి చంద్రబాబుకు బహుమానంగా ఇద్దామని అరవింద బాబు బీసీ సోదరులను కోరారు.నా తుది శ్వాస విడిచే వరకు నరసరావుపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటానని అరవింద బాబు ఎప్పటికీ మీ వాడేనని గెలిచిన ఓడిన మీకోసమే పని చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.